

బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, తదితరులు

మల్లాపూర్:మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా కాప్రా సర్కిల్ పరిధిలోని సైనిక్‌పురి చౌరస్తాలో తిరుపతయ్య ముదిరాజ్ సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, నాయకులు సేవా ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

శామీర్‌పేట: జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా శామీర్‌పేటలో వంగ వెంకట్‌రెడ్డి, అప్జల్‌ఖాన్, నర్సింహారెడ్డి, నిస్సార్, సమీర్‌ఖాన్, శ్రీనివాస్‌లు పూలే చిత్ర పటానికి గురువారం నివాళులర్పించారు.

మహాత్మా జ్యోతి రావు పూలే చిరస్మరణీయులు

మల్కాజిగిరి, నవంబర్ 28: మహాత్మా జ్యోతిరావు పూలే చిరస్మరణీయులని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే, గౌతంనగర్ చౌరస్తాలో కార్పొరేటర్ సునీతరాము యాదవ్, అల్వాల్ సర్కిల్‌లో నాయకులు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రటానికి, విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ రూ.7.22లక్షల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. వెంకటాపురం డివిజన్ ఆర్టీసీ కాలనీలోని బోరా కమ్యూనిటీ స్కూల్, శ్మశనవాటిను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, రాముయాదవ్, అమీనుద్దిన్, ఉస్మాన్, సంతోష్‌నాయుడు, సాయిగౌడ్, ఇబ్రహీం, సాయికిరణ్, సూరి, గుప్త తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ చౌరస్తాలో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డితో కలిసి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండారి

మౌలిక వసతుల కల్పనకు కృషి అభినందనీయం

పాఠశాలలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్, నవంబర్ 28: బీఈఎల్ కంపెనీ సహకారంతో పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ రాజీవ్‌నగర్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి పనులకు బీఈఎల్ కంపెనీ ద్వారా మంజూరైన రూ.21 లక్షల నిధులతో పాఠశాల ప్రహరీ ,నీటి పంపు, రంగులు, బాత్‌రూమ్‌లు, ప్రధాన గేటు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే,స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్ రెడ్డి, కంపెనీ జనరల్ మేనేజర్స్ కె. శ్రీనివాస్, సీహెచ్. విశ్వనాథన్, కందుకూరి రవిలతో కలిసి పాఠశాలలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేందర్‌రెడ్డి, బెల్ కంపెనీ ఫైనాన్స్ హెడ్ బి. శ్రీనివాస్‌రావు, నాయకులు బి. వెంకటాచారి, జంపాల్‌రెడ్డి, నవీన్‌గౌడ్, జయ్‌పాల్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అవసరాలను గుర్తించాలి

శామీర్‌పేట వైఎస్ఆర్ విగ్రహం వద్ద రోడ్డును పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటగోపాల్.

శామీర్‌పేట, నవంబర్ 28: ప్రజావసరాలను గుర్తించి సమస్యలకు సత్వర పరిష్కార మార్గాలు చూపాలని తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ అన్నారు. శామీర్‌పేట వైఎస్ఆర్ చౌరస్తాలో సర్వీస్ రోడ్డు, గ్రామంలోని రోడ్లు, పారిశుధ్య విషయంలో గ్రామస్తులు కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో గురువారం శామీర్‌పేటలోని ప్రధాన కూడళ్లు, రోడ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వీస్ రోడ్డు పునఃనిర్మాణంతోనే ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందని ప్రజల అభ్యర్థన మేరకు రోడ్డు నిర్మాణ పనులకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్య, రోడ్డు ప్రమాదాలు నివారణకు సర్వీస్ రోడ్డు ఆవశ్యకతను గుర్తించినట్లు తెలిపారు. త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్‌యాదవ్, కుమార్, వెంకటేశ్, రమేశ్, పర్యావరణ ఇంజిర్ రేణుక, సూపర్‌వైజర్ నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

లబ్దిదారులకు సీయం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేస్తున్న మంద సంజీవరెడ్డి.

బోడుప్పల్, నవంబర్28: బోడుప్పల్ నగరపరిధిలోని 26వ డివిజన్‌కు చెందిన డి.సోనియా ఇటీవల అనారోగ్యానికి గురైంది. ఈ మేరకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన మంజూరైన రూ.21500/చెక్కును గురువారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి సోనియా కుటుంబసభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చొరవతో లబ్ధిదారులకు చెక్కులు సకాలంలో అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో 26వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాసాల మహేష్‌యాదవ్, నాయకులు ఎండీ అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

నాగారాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

13వ వార్డులో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 28: నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు భవానీనగర్ కాలనీలో రూ. 16 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను గురువారం చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు, నాయకులు. వివిధ కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలి

మాట్లాడుతున్న ప్రొఫెసర్ రవిశంకర్ రెడ్డి తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 28: ప్రతి విద్యార్థి శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించి వినూత్న ప్రయోగాలతో గుర్తింపు తీసుకురావాలని కామినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రొఫెసర్ రవిశంకర్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్ లోని సంస్కృతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో బీ ఫార్మసీ, ఫార్మాడీ, ఎంఫార్మసీ విద్యార్థులకు 2024-25 ఓరియెంటేషన్ గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ మల్లాడి రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రావణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ భవనానికి భూమిపూజ

భూమిపూజలో పాల్గొన్న సీనియర్ సిటీజన్స్ ప్రభతినిధులు

బోడుప్పల్, నవంబర్28: సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ భవనానికి గురువారం భూమిపూజ చేశారు. గురువారం చెన్నారెడ్డి ఎన్‌క్లేవ్ ఫేస్-1లో సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు జె.లక్ష్మారెడ్డి కమ్యూనిటీ భవనానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ప్రధాన కార్యదర్శి మద్దికుంట లక్ష్మారెడ్డి, చంద్రశేఖర్, సుధాకర్, రాంరెడ్డి, నర్సింహరెడ్డి, భిక్షపతి, మనోహర్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, రాజారామ్, హరినాథ్, నర్సింహ, రాజరాజు తదితరులు పాల్గొన్నారు.

టెన్నిస్‌లో క్రితికారెడ్డికి బంగారు పతకం

క్రితికారెడ్డి

బోడుప్పల్,నవంబర్28: రాష్ట్రస్థాయి టెన్నిస్ క్రీడలో క్రితికారెడ్డి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. అండర్17 విభాగంలో 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి లాన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో ప్రథమస్థానంతో బంగారు పతకాన్ని కైవసం చేసుకొన్నారు. డిసెంబర్ 3న అజ్మీర్‌లో జరిగే జాతీయస్థాయి క్రీడలకు తెలంగాణ నుంచి క్రితికారెడ్డి ఎన్నికైంది.

సమాచార హక్కు చట్టంపై భరోసా కల్పించాలి

హయత్‌నగర్, నవంబర్ 28 : ప్రభుత్వం సమాచార హక్కు చట్టంపై ప్రజలకు భరోసా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా బత్తుల మహేశ్‌గౌడ్ కోరారు. గురువారం ఈ మేరకు హైదరాబాద్‌లోని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ కార్యాలయంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి చేతుల మీదుగా బత్తుల మహేశ్‌కు తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ కాల క్రమేణా ఆర్టీఐ యాక్టు చట్టం అంతరించిపోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ యంత్రాంగం సమాచారాన్ని వెల్లడించని కారణంగా సక్రమంగా జరగాల్సిన పనులు అడ్డదారిలో జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత అధికార యంత్రాంగంలో జవాబుదారి తనంతో ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల్లో సమాచారం ఇవ్వాలని కోరారు. ఆయా శాఖల పౌరసమాచార అధికారులతో జిల్లా కేంద్రంగా కమిషన్ కోర్టును ఏర్పాటు చేసి సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా కేసుల విచారణ ప్రక్రియను నిర్వహించి దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని అందించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, తెలంగాణ మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు గంగా ప్రియరెడ్డి, లక్ష్మి ప్రియ, యాదగిరిగౌడ్, దయాకర్‌రెడ్డి, కుమార్ యాదవ్, లగ్గొని శ్రీనివాస్ గౌడ్, నరేశ్ గౌడ్ పాల్గొన్నారు.

మాలమహానాడు పాదయాత్రకు ఘన స్వాగతం

కీసర, నవంబర్ 28: మాలమహానాడు పాదయాత్రకు కీసరలో మాలలు ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జాతీయ మాలమహానాడు రాష్ట్ర నాయకులు చిప్పల నర్సింగ్‌రావులతో పాటు భారీ ఎత్తున పాదయాత్ర ద్వారా మాలలు అధిక సంఖ్యలో కీసరలోని అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకొన్నారు. డిసెంబర్ 1న తేదీన పాదయాత్ర ముగింపు రోజు జింఖాన గ్రౌండ్స్‌లో జరిగే మాలల సింహగర్జన సభకు భారీ ఎత్తున మాలలు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుజ్జుల పరుశురాం, మేడ్చల్ జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షులు ప్రవీన్, సీనియర్ నాయకులు యాద్గార్‌పల్లి మాజీ సర్పంచ్ అర్జున్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేణుగోపాల్, మండల అంబేద్కర్ సంఘం అంజి, మాల మహానాడు నాయకులు కృష్ణ,బాలకృష్ణ,సాయిలు, చంద్రయ్య, చింటు పలువురు పాల్గొన్నారు.

కీసరలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాలమహానాడు పాదయాత్రకు స్వాగతం పలికిన మండల మాల సంఘం నేతలు

రాంపల్లి పాత గ్రామంలో 50 ఫీట్ల రోడ్డు ఏర్పాటు చేయాలి

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 28: నాగారం మున్సిపాలిటీ రాంపల్లి 2, 3వ వార్డులోని అంబేద్కర్ విగ్రహం నుంచి ఎరిమేల వాగు వరకు 50 ఫీట్ల రోడ్డు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నేత గండి అంజయ్యగౌడ్, పలువురు గ్రామస్తులు మున్సిపల్ కార్యాలయంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నేత అంజయ్యగౌడ్

బాలకృష్ణను కలిసిన కార్పొరేటర్

ఉప్పల్, నవంబర్ 28: నాచారంలో అతిపెద్ద మార్కెట్‌ను తీసుకురావడంపై నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు సినీనటుడు బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. హైపర్ మార్కెట్ రావడం ద్వారా వందల సంఖ్యలో స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. ఉపాధి కల్పించిన ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు.

గ్రంథాలయానికి స్థలం కేటాయించాలని వినతి

జవహర్‌నగర్, నవంబర్ 28: జవహర్‌నగర్ కార్పొరేషన్ బీజేఆర్‌నగర్‌లో గ్రంథాలయ భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెపల్లి శివకుమార్ కాప్రా ఎమ్మార్వో సుచరితకు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు బీజేఆర్‌నగర్‌లోని సర్వే నం. 340లో గల ఖాళీ స్థలాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గ్రంథాలయానికి కేటాయించాలని గురువారం తహసీల్దార్ ఆఫీసులో వినతిపత్రం అందజేశారు.

వివాహిత అదృశ్యం

సునీత(ఫైల్)

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 29: వివాహిత అదృశ్యమైన ఘటన ఘట్‌కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం.. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పటేల్‌నగర్‌లో దర్శనం కృష్ణ, సునీత (35) దంపతులు నివాసం ఉంటూ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈనెల 21న కృష్ణ కూలీ పనులకు వెళ్లగా అతని భార్య ఇంట్లో పిల్లలను వదిలి గురుకుల కళాశాల సమీపంలో ఉన్న నివాసం ఉంటున్న కృష్ణఅన్న కూతురు ఇంటికి వెళ్లివస్తానని వెళ్లింది. అప్పటి నుంచి తిరిగి ఇంటికి రాకపోవటంతో ఆమె కోసం అంతటా వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో గురువారం కృష్ణ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. సునీత చామనిచాయ రంగు,ఎత్తు 5.2 ఉన్నట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మినీలారీ, ఆటో ఢీ..

జగద్గిరిగుట్ట, నవంబర్ 28 : షాపూర్‌నగర్ - జగద్గిరిగుట్ట రోడ్డులో గురువారం మధ్యాహ్నం మినీలారీ, చెత్త తరలించే ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయి. సంఘటనలో ఆటోడ్రైవర్‌కు స్వల్పగాయాలయ్యాయి. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను తొలగించి ట్రాఫిక్‌ను నియంత్రించారు.

అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలి

ఉప్పల్, నవంబర్ 28: జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తిని చిలుకానగర్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ గురువారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డివిజన్‌కు కేటాయించాల్సిన అభివృద్ధి పనుల కోసం నిధులు విడుదల చేయాలని వినతిపత్రం అందజేశారు. సర్వే ఆఫ్ ఇండియా రోడ్డు వద్ద పుట్‌ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ట్రంక్ లైన్ ఏర్పాటు, మల్టీలెవల్‌ఫంక్షన్‌హాల్ నిర్మాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు బన్నాల ప్రవీణ్ పాల్గొన్నారు.

గ్రేటర్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ బన్నాల

ఎంఫిల్ ఇన్ రిహాబిలిటేషన్ సైకాలజీ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 28: ఓయూ పరిధిలోని ఎంఫిల్ ఇన్ రిహాబిలిటేషన్ సైకాలజీ కోర్సు పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండో సంవత్సరం (పార్ట్-2) రెగ్యులర్ పరీక్ష ఫీజును వచ్చే నెల 11వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్టు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చు.

బీఫార్మసీ పరీక్ష ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 28: ఓయూ పరిధిలోని బీఫార్మసీ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఫార్మసీ (పీసీఐ) మొదటి, రెండు, మూడు, నాలుగు, అయిదు, ఆరో సెమిస్టర్ల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

నేడు జిల్లా సీనియర్ మహిళా కబడ్డీ జట్ల ఎంపిక

దుండిగల్,నవంబర్18 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లిలోని కాసాని కబడ్డీ అకాడమీలో శుక్రవారం మేడ్చల్ జిల్లా సీనియర్ మహిళా కబడ్డీ జట్ల సెలక్షన్స్ జరుగుతాయని జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ చంద్రహాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేశ్‌ముదిరాజు స మక్షంలో జట్ల ఎంపిక జరుగుతుందన్నారు. సెలెక్షన్స్‌లో పాల్గొనదలచిన మహిళా కబడ్డీ క్రీడాకారులు 75కిలోలలోపు బరువు ఉండాలని, అర్హులైనవారు తమ ఆధార్ కార్డుతో హాజరు కావాలని తెలిపారు.

ఫోన్: 73967 49998లో సంప్రదించాలని కోరారు. జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారుల కు హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో డిసెంబర్ 12 నుంచి10 వరకు నిర్వహించే 71వ సీనియర్ మహిళల అంతర్ జిల్లా కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

కస్తూర్బా టీచర్లకు కనీస వేతనం చెల్లించాలి

కందుకూరు, నవంబర్ 28 : ప్రభుత్వ కస్తూర్బా బాలికల పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు కనీస వేతనాలను చెల్లించాలని రంగారెడ్డి జిల్లా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యక్షురాలు కల్పన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కస్తూర్బా ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జిలను ధరించి నిరసన తెలిపారు. మండల టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షుడు రవి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బుగ్గరాములుతో కలిసి ఆమె మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పునకు అనుగుణంగా కస్తూర్బా, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వం తక్కువ వేతనంతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కసూర్బా ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ భార్గవి పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

నేడు విద్యుత్ సరఫరా బంద్

ఘట్‌కేసర్: పోచారం మున్సిపాలిటీ నారపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4గంటల వరకు ఇన్ఫోసెస్ ప్రాంతం,శరన్య హిల్స్,శివాలయం దేవాలయం,పోచారం, అన్నానగర్,సద్భావన,ఏవి కన్‌స్ట్రక్షన్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ వి.ప్రదీప్ కుమార్ తెలిపారు.

బాలాజీనగర్ సబ్ స్టేషన్ పరిధిలో..

జవహర్‌నగర్: 11కేవీ బాలాజీనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో బాలాజీనగర్ ప్రధాన రహదారి, సంతోష్‌నగర్, శివాజీనగర్, శ్రీరామ్‌నగర్, మార్వాడీలైన్, జ్యోతికాలనీ, భజరంగ్‌నగర్, వీకే ఎన్‌క్లేవ్, కల్యాన్ సులోచన, మోహన్‌రావ్‌కాలనీ, మార్కెట్‌రోడ్, శాంతినగర్, ముత్తుస్వామికాలనీ, వెంకటేశ్వరకాలనీ, బీజేఆర్‌నగర్, చెన్నాపురం, భగత్‌సింగ్‌కాలనీ, ఆర్మీడెంటల్‌కాలేజీ, లక్ష్మీనర్సింహకాలనీ, వికలాంగులకాలనీ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, సీఆర్‌పీఎఫ్ పరిధిలో... సీఆర్‌పీఎఫ్, అరుంధతినగర్, మల్లెలగూడ, ఫరానగర్, మల్కారం, గోశాల ప్రాంతాలో మధ్యాహ్నం 2 నుంచి 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సాంబశివరావ్ తెలిపారు.

నాగారంలో...

మేడ్చల్ కలెక్టరేట్: నాగారం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో 11 కేవీ గాంధీనగర్ కాలనీ ఫీడర్ పరిధిలోని గాంధీనగర్ కాలనీ, మాదిరెడ్డి మల్లారెడ్డి రెడ్డి కాలనీ, బీఎంఆర్ ఎన్‌క్లేవ్, వెస్ట్ గాంధీ నగర్, భవాని నగర్, శివాలయం, తదితర కాలనీలలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

భవనాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ కొండల్‌రెడ్డి, అధికారులు

ఘట్‌కేసర్,నవంబర్28: పోచారం మున్సిపాలిటీ నారపల్లిలోనిర్మిస్తున్న జంతు కుటుంబ నియంత్రణ భవనాన్ని చైర్మన్ కొండల్‌రెడ్డి గురువారం పరిశీలించారు. మున్సిపాలిటీ, ఆర్థిక సంఘం నిధులు రూ.47లక్షలతో నిర్మిస్తున్న ఈ భవనలో కల్పిస్తున్న సౌకర్యాలను చైర్మన్ పరిశీలించి సలహాలు, సూచనలు చేశారు. భవన నిర్మాణం చివరి దశ ఉందని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలని ఆయన అధికారులకు కాంట్రాక్టర్‌కు సూచించారు.కమిషనర్ వీరారెడ్డి,మేనేజర్ అంజన్‌రెడ్డి,పోచారం వెటర్నరీ డాక్టర్ సుష్మ,మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు 'రైతుల పండుగ'

కీసర, నవంబర్ 28: ఈనెల 29న మహబుబ్‌నగర్ జిల్లాలో జరిగే రైతుల పండుగను సభకు రైతులు తరలిరావాలని ఏవో మాధవిలత కోరారు. 29న కీసరలోని రైతువేధిక నుంచి ఉదయం 6గంటలకు ఇమిస్తాన్పూర్, మహబుబ్‌నగర్ జిల్లాకు బస్సు బయలుదేరుతుందన్నారు. రైతులు అధిక సంఖ్యలో విచ్చేయాలని ఆమె సూచించారు.